సాక్షి 24|7

తూర్పుగోదావరి

ఆదివారం 7-1-2018

జన్మభూమి సభలో అపశృతి



- వృద్ధాప్య పింఛన్‌కు వచ్చి కుప్పకూలిన వృద్ధుడు
- కాకినాడ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి

-7లో..



పోటా..పోటీ...
అంతా ఫుల్

-6లో..

- పోటీ పరీక్షల హబ్‌గా కాకినాడ
- శిక్షణ కోసం తరలివస్తున్న అభ్యర్థులు
- పోర్ట్ సిటీకి విద్యార్థుల తాకిడి
- నిరుద్యోగులతో కిక్కిరిసిపోయిన శిక్షణా సంస్థలు
- హాస్టల్స్‌లో నో వేకెన్సీ....అద్దె ఇళ్లకు గిరాకీ
- ఫ్యాకల్టీకి మంచి డిమాండ్

సాక్షి
స్థానికం
2
తూర్పుగోదావరి | ఆదివారం | జనవరి | 7 | 2018

మోడల్ ప్రాజెక్టుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి

-రూ.660 కోట్లతో 157 నియోజకవర్గాల్లో నిర్మాణం
-పంచాయతీరాజ్ మంత్రి లోకేష్


పి.వెంకటాపురంలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

జగ్గంపేట: రాష్ట్రంలో 157 నియోజక వర్గాల్లో 157 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి రూ.660 కోట్లతో 20,700 కిలోమీటర్ల మేర మోడల్ ప్రాజెక్టుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించనున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అండ్ ఐటీ, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గండేపల్లి మండలం కొత్త నాయకంపల్లిలో శనివారం 'జన్మభూమి – మా ఊరు' సభలో ఆయన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో 27 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇంకా 16 లక్షలు కట్టాల్సి ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ నియోజకవర్గానికి కావల్సిన ఎనిమిది డిమాండ్లను మంత్రి ముందుంచగా వాటిని పరిశీలిస్తామన్నారు. కలెక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జన్మభూమి ద్వారా సమస్యలు పరిష్కారం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉప ముఖ్యమంత్రి చిన రాజప్ప, ఎంపీ తోట నరసింహం, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. మినుములు రేటు క్వింటాకు రూ.4వేలు ఉండడంతో గిట్టుబాటు లేక నష్టపోతున్నామని నాయకంపల్లి రైతు బూరుగుపల్లి బాలరాజు, ఉపాధి కూలి సొమ్ము రాలేదని మహిళలు మంత్రికి ఫిర్యాదు చేశారు.కాగా గండేపల్లి మండలం కోటపాడు నుంచి పి.నాయకంపల్లి వరకు రూ.2.4 కోట్లతో నిర్మించే రోడ్డుకు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్లతో నిర్మించిన బావవరం వాటర్ స్కీమ్‌ను ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

రూ.22 వేల కోట్లతో రక్షిత నీరు

కాకినాడ రూరల్: రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి 2019 నాటికి పూర్తి స్థాయిలో రక్షిత తాగునీటిని అందించేందుకు రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నటు పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేష్ అన్నారు. కాకినాడ రూరల్ మండలం పి.వెంకటాపురంలో రూ.15 కోట్లతో నిర్మించిన సూర్యారావుపేట సమగ్ర రక్షిత మంచినీటి పథకం రెండో దశను ఆయన శనివారం ప్రారంభించారు. జిల్లాలో తాగునీటిని అందించేందుకు రూ. 3,300 కోట్ల ఖర్చు చేస్తున్నామని, ఇప్పటికే ఇందులో రూ.800 కోట్లు విడుదల చేశామని తెలిపారు. సూర్యారావుపేట ఫేజ్–2 పథకాన్ని ఫాస్ట్‌ట్రాక్ మోడ్‌లో పూర్తి చేసినందున రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిని, కలెక్టర్ కార్తికేయ మిశ్రాను మంత్రి అభినందించారు.

తెలంగాణకు దీటుగా అభివృద్ధి

పెద్దాపురం: తెలంగాణాకు దీటుగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి సాధిస్తామని పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పెద్దాపురం ఏడీబీ రోడ్డులో నిర్మించిన అపర్ణ విట్రో సిరామిక్ టైల్స్ ఇండస్ట్రీని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 2019 నాటికి ఐటీ రంగంలో సుమారు లక్ష ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నట్టు చెప్పారు. హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ ఏపీలో పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వాలుతిమ్మాపురం రోడ్డులోని అందరికీ ఇళ్లు గృహ సముదాయాన్ని మంత్రులు, ఎంపీ కలిసి పరిశీలించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, కె.రవికిరణ్‌వర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం



టూరిజం బోటును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి నారాయణసామి. ఎస్పీబాలసుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న సీఎం నారాయణసామి

యానాం: ప్రజాఉత్సవాలలో పాల్గొనడానికి శనివారం పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామికి యానాం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం ముఖ్యమంత్రి వి నారాయణసామి వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం పుదుచ్చేరి వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన 19వ ఫలపుష్పప్రదర్శనను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు, సంక్షేమమంత్రి ఎం.కందసామి, ప్రత్యేక రిప్రజెంటేటివ్ ఎ.జాన్‌కుమార్, టూరిజం డైరెక్టర్ ఆర్.మునిసామి, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, అగ్రికల్చర్ డీడీ కె.శివశంకర్ మురుగన్ తదితరులు పాల్గొన్నారు. వందలాది రకాల పూలమొక్కలు ఏర్పాటుచేసిన ఫలపుష్పప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

జనాదరణతోనే 51 ఏళ్లుగా గానం : బాలు

యనాం: తన నుంచి ప్రజలు ఆశించేది పాట అని కాని తాను ఆశించేది ప్రజాఆశీస్సులేనని ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. యానాం ప్రజా ఉత్సవాలను పురస్కరించుకుని ఆయనను సీఎం నారాయణసామి, మంత్రులు మంత్రులు మల్లాడి కృష్ణారావు, కందసామి తదితరులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా 51 ఏళ్ల పాట కొనసాగడానికి ప్రజల ఆదరణే కారణమని అన్నారు.కేంద్రీయ హిందీసమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను ఘనంగాసత్కరించారు.

తెలుగుభాషకు ప్రాచీన హోదా తెచ్చింది వైఎస్సే

అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం నారాయణసామికి తనకు రాజ్యసభలో వుండే అనుబంధాన్ని గుర్తుచేశారు. తెలుగుకు ప్రాచీన హోదా తెచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కీర్తించారు. ఆయన తెలుగు జాతి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

దళిత వ్యతిరేక విధానాలపై పోరాడతాం


అమలాపురంలో దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్, దళిత నాయకులు

మాజీ ఎంపీ హర్షకుమార్

అమలాపురం టౌన్: బీజేపీ ప్రభుత్వం వచ్చాక దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోయాయని, తాజాగా మహారాష్ట్రలో భీమా–కోరేగావ్ సంఘటనే దీనికి సాక్ష్యమని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. దళిత వ్యతిరేక విధానాలపై పోరాటానికి సయాయత్తమవుతున్నామన్నారు. మహారాష్ట్రలో దళితులపై దాడులను నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో అమలాపురం గడియారం స్తంభం సెంటరులో కోనసీమ దళితులు శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరంలో హర్షకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అండదండలున్న ఆర్ఎస్ఎస్, భజరంగ దళ్ వంటి మతోన్మాద సంస్థలు దళితులపై దాడులకు తెగబడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కూడా గరగపర్రు, సూదాపాలెం, పెందుర్తి ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. శిబిరాన్ని కోనసీమ దళిత ఐక్య వేదిక నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు ప్రారంభించారు. రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు నల్లా విష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీ సంఘీ భావం తెలిపారు. కోనసీమ దళిత ఐక్యవేదిక ఛైర్మన్ డీబీ లోక్, కన్వీనర్ జంగా బాబూరావు, దళిత నాయకులు పెయ్యల శ్రీనివాసరావు, సాధనాల వెంకట్రావు, ఉండ్రు బాబ్జి, నక్కా సంపత్‌కుమార్, యార్లగడ్డ రవీంద్ర, ములపర్తి సత్యనారాయణ ఈతకోట బాలాస్వామి, రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ హర్షకుమార్‌తో పాటు దళిత నాయకులు దీక్ష పూనారు.

లోకేష్ పర్యటనలో 'ఆర్ఎస్' అలక

–హోం మంత్రి తీరుపై అసహనం

కాకినాడ: ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన సందర్భంగా హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తీరుపై శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అలక వహించారు. లోకేష్ బస చేసిన అర్అండ్‌బి అతిథి గృహం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. లోకేష్‌ను కలిసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. కలెక్టర్ కార్తికేయమిశ్రాతోపాటు రెడ్డి సుబ్రహ్మణ్యం కూడా అక్కడే వేచి ఉన్నారు. లోకేష్‌ను పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసే విషయమై రాజప్ప తీరుపై రెడ్డి సుబ్రహ్మణ్యం తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ నేతలు చెప్పారు. తనకు నచ్చిన వారిని లోపలికి పిలిచి లోకేష్‌కు పరిచయం చేసిన రాజప్ప కేబినెట్ హోదా కలిగిన శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌ను పరిగణనలోకి తీసుకోలేదంటున్నారు. దీంతో ఆయన తీవ్ర అసహనంతో బయటే కూర్చుండిపోయారని టీడీపీ వర్గాలు చెప్పాయి.

వచ్చే ఎన్నికల్లో 'బాబు'కు బుద్ధి చెపుతాం

మత్స్యకార నేత చిట్టిబాబు


సమావేశంలో మాట్లాడుతున్న కర్రి చిట్టిబాబు

అమలాపురం టౌన్: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చుతామని, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇవ్వడమే కాక ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కూడా నేడు నిలువునా మోసం చేశారని జాతీయ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు అన్నారు. అమలాపురంలోని అగ్నికుల క్షత్రియ సామాజిక భవనంలో జిల్లా మత్స్యకార నాయకుడు మల్లాడి హనుమంతరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో చిట్టిబాబు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చంద్రబాబు హామీలను నమ్మి 90 శాతం మత్స్యకారులు టీడీపీకి ఓటు వేశారని, గతంలో ఆయనకు మత్స్యకార నాయకులు వినతిపత్రం ఇస్తే అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేశారు. నయవంచన చేసిన చంద్రబాబుకు, టీడీపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మత్స్యకారులను అవమాన పరిచేలా మాట్లాడిన చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేకాడి సత్యనారాయణవర్మ, చిప్పల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లు ధర్మరాజు, పెమ్మాడి స్వామి, గాడి సత్తిబాబు, ఓలేటి పరమేశ్వరరావు, కొపనాతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దౌడుకు రంగం సిద్ధం

పంజాబ్ సింధు బ్రీడ్‌తో తాడిపర్తికి చెందిన మిసైల్ గుర్రం





గుర్రపు పరుగు పోటీలకు తయారు చేసిన ట్రాక్



అచ్యుతాపురం నుంచి వచ్చిన మార్వాడీ రకానికి చెందిన బాదల్ గుర్రం



హైదరాబాద్ వేద గురుకులానికి చెందిన 18 నెలల రాణి

- పరుగుకి సిద్ధమైన పంచ కల్యాణులు
- నేడు ఏపీ, తెలంగాణ స్థాయి గుర్రం పరుగు, అందాల పోటీలు
- ముఖ్య అతిథులుగా మంత్రులు యనమల, నిమ్మకాయల..

తుని రూరల్:

అశ్వశక్తి ప్రదర్శనకు తుని మండలం టి.తిమ్మాపురంలో సర్వం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వివిధ ప్రాంతాల నుంచి తమ సత్తా దలటేందుకు గుర్రాల పోటీదారులు సిద్ధమయ్యారు. పరుగులో తమదే పైచేయిగా నిలిచేందుకు గుర్రాలను సన్నద్ధం చేశారు. రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల విలువైన గుర్రాలు టి.తిమ్మాపురం చేరాయి. ఆదివారం జరిగే పరుగు, అందాల పోటీల్లో 70 వరకు గుర్రాలు పాల్గొంటాయని నిర్వహకులు అంచనా వేశారు. ఒక్కొక్క గుర్రానికి ఒక్కొక్క చరిత్ర ఉందని పోటీదారులు తెలిపారు. ప్రత్యేక ఆహారం అందిస్తున్నట్టు యజమానులు తెలిపారు. ఉదయం పాలు, దాణా, శెనగ పట్టు, పచ్చిగడ్డిమేత, మధ్యాహ్నం శెనగపొట్టు, పచ్చిగడ్డి మేత, రాత్రి బెల్లం ఆహారంగా పెడుతున్నట్టు తెలిపారు. రోజు శిక్షణతో పాటు అరగంట ఈత, సాయంత్రం స్నానం చేయిస్తామన్నారు. శరీరంలో కొవ్వు శాతం పెరుగుతున్నందువల్ల జీడి, బాదం వంటి పప్పులను పెట్టడంలేదన్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన షెడ్లలోనే గుర్రాలకు బస ఏర్పాటు చేస్తామన్నారు. గుర్రం పెంపకం, పోటీల్లో పాల్గొనడం హాబీయేనని యజమానులు అంటున్నారు. గుర్రాల పోషణకు పెద్ద మొత్తంలో ఖర్చవుతున్నట్టు తెలుస్తుంది.

ఆహ్లాదం, ఆసక్తి రేకెత్తిస్తున్న గుర్రాలు: వివిధ రకాల గుర్రాలను తిలకించేందుకు పలువురు ప్రాంగణానికి వస్తున్నారు. అందం, ఆహారపు అలవాట్లను యజమానులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆహ్లాదం కలిగిస్తున్న గుర్రాల ఆహారపు అలవాట్లు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. యజమానులు ఎంతో శ్రద్ధవహిస్తున్నట్టు పలువురు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి వేద గురుకులం నుంచి రాణి, కాళి పేర్లుగల రెండు గుర్రాలు వచ్చాయి. ఇందులో రాణి వయసు 18 నెలలు, ఇప్పటికే ఐదారేళ్లు మీరినట్టు కనిపిస్తుంది. అందంలోను సాటిలేనన్నట్టుగా ఉంది. రాణీని 15నెలల వయస్సులో రూ.ఐదు లక్షలకు, ఏడు సంవత్సరాల వయస్సుగల కాళిని రూ.నాలుగు లక్షలకు కొనుగోలు చేసినట్టు గురుకులం ప్రతినిధి తెలిపారు. కాళి ఇప్పటికే ఎన్నో పరుగు పోటీల్లో పాల్గొందని, పంజాబ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో మూడో స్థానంలో నిలిచిందన్నారు. పంజాబ్ సింధు (బ్రీడ్)కు చెందిన మిసైల్ గుర్రం పెద్దాపురంలో అందాల పోటీల్లో విజేతగా నిలిచినట్టు తాడిపర్తికి చెందిన యజమాని తెలిపారు. దీన్ని రూ.మూడు లక్షలకు కొనుగోలు చేశామన్నారు. విశాఖ జిల్లా అచ్యుతాపురం నుంచి మార్వాడీ రకానికి చెందిన బాదల్ గుర్రం, పెద్దాపురం నుంచి పంచకల్యాణి రంగు దిపో గుర్రం ఆకర్షిస్తున్నాయి. దీని వయస్సు మూడున్నరేళ్లు. రాజస్తాన్ బ్రీడ్‌కు చెందిందిగా యజమాని తెలిపారు.

మూడు విభాగాల్లో పోటీలు

వైఆర్‌కే స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు తెలిపారు. కిలో మీటరు దూరం గుర్రపు పరుగు పోటీలు, ఆడ, మగ గుర్రాలకు వేర్వేరుగా అందాల పోటీలు (మూడు విభాగాలు) నిర్వహిస్తున్నారు. పరుగు పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.30వేలు, రెండవ బహుమతిగా రూ.25వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు నగదు బహుమతి ప్రకటించారు. అందాల పోటీల రెండు విభాగాల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులుగా రూ.15వేలు, రూ.10వేలు, రూ.ఐదు వేలు చొప్పున అందిస్తారు. కన్సొలేషన్, అదనపు బహుమతులను అందించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదగా అందించనున్నారు. ప్రాంగణానికి సమిపంలో ఉన్న పొలాలు, తోటల్లో వాహనాలు నిలిపేందుకు, ఇతర ఏర్పాట్లు చేసినట్టు శేషగిరిరావు తెలిపారు. నిర్వహణ ఏర్పాట్లను పెద్దాపురం డీఎస్పీ రామారావు పరిశీలించి, పలుసూచనలు చేశారు.



ట్రయల్ రన్‌లో అబ్బురపరచిన పెద్దాపురానికి చెందిన పంచకల్యాణి

పరువు కోసం 'పచ్చ'పాతం..!


తూర్పుగోదావరి
సంస్థానంలో మహా దోపిడీ

గత ఏడాది డిసెంబరు 28న 'సాక్షి' దినపత్రికలో దేశం నేతల బాగోతంపై వెలువడిన కథనం

సాక్షి ఎఫెక్ట్..

- అవినీతికి పాల్పడింది దేశం నేతలే..!
- టీడీపీ నుంచి ముగ్గురి సస్పెన్షన్
- పార్టీ పరువుకు భంగం కలిగించారని చర్యలు
- మిగిలినవారి మాటేమిటంటున్న భక్తులు

పిఠాపురం:

అవినీతికి తాము వ్యతిరేకం అంటూ.. పాత కమిటీకి చెక్ పెట్టి కొత్త కమిటీని ఏర్పాటు చేశామన్నారు. తీరా చూస్తే తొమ్మిది నెలల్లోనే కోట్ల రూపాయలు కొల్లగొట్టేసారన్న ఆరోపణలు రాగానే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో చోటుచేసుకున్న అవినీతిలో అధికార పార్టీ నేతలే కీలకం అంటూ 'సాక్షి' దిన పత్రికలో 'సంస్థానంలో మహా దోపిడీ' శీర్షికన గత ఏడాది డిసెంబరు 28న వెలువడిన కథనం అధికార పార్టీలో వణుకు పుట్టించింది. అవినీతి పరులు ఎంతటి వారెవరైనా వదిలేది లేదంటున్న అధికార పార్టీ నేతలు భక్తుల సొమ్మును నిలువునా దోచేసారనే ఆరోపణలు ప్రకంపనలు సృష్టించడంతో దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. తమ తప్పు లేదని తమ పార్టీకి సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినా 'సాక్షి' కథనంతో బహిరంగంగా ప్రజలు, భక్తులు దుయ్యబట్టడంతో చేసేది లేక శనివారం ముగ్గురు సంస్థానం సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకునే వరకు పాలక వర్గ సభ్యులుగా ఉన్న రెడ్డెం శేషారావు (బాబులు) రెడ్డెం జనార్దన్, రావుల మాధవరావు అనే ముగ్గురు పార్టీ పరువుకు భంగం కలిగేలా పనిచేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

మిగిలిన సభ్యుల మాటేమిటి..?

సంస్థానం కమిటీలో ఉన్న మిగిలిన సభ్యుల ఊసెత్తకుండా కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే పార్టీ పరువుకు భంగం కలిగించారనడం వెనుక రహస్య మేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒక పక్క పాలక వర్గం తమ హయాంలో అక్రమాలకు పాల్పడ్డారని దేవాదాయ శాఖాధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అదే విషయాన్ని శుక్రవారం సంస్థానంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సైతం ధ్రువీకరిస్తూ అవినీతికి పాల్పడిన పాలక వర్గ సభ్యులపై క్రిమినల్ కేసులు, రికవరీలు చేస్తామని ప్రకటించారు. పాలక వర్గం అంతా ఈ అవినీతి ఆరోపణలకు బాధ్యత వహించాల్సి ఉండగా కేవలం ముగ్గురినే తప్పుపట్టడంలో ఆంతర్యమేమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో పాత పాలకవర్గం అవినీతికి పాల్పడుతోందని ఆందోళనలు ధర్నాలు చేసి మరీ తమ నేతలను పాలకవర్గంగా నియమించుకున్న దేశం నేత సాధించిందేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కేవలం తొమ్మిది నెలల్లోనే రూ.కోట్లు కొల్లగొట్టేసారనే ఆరోపణలకు గురి కావడం దేశం నేతల అవినీతికి పరాకాష్టగా స్థానికులు చెప్పుకుంటున్నారు. తాము వేసిన కమిటీ నిర్వాకం బయటపడగనే ఆ అవినీతి తమ పార్టీకి సంబంధం లేదన్నట్టుగా ప్రజల్లో మెప్పు పొందడానికే ఇలా సస్పెన్షన్ డ్రామా ఆడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిజంగా అవినీతిని సహించని వారైతే కొందరిని పక్కన పెట్టి కొందరిపై చర్యలు తీసుకోవడమేమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కావాల్సిన వారిని కాపాడుకుంటూ తమ మాట వినని వారిపై చర్యలు తీసుకుని చేతులు దులుపుకొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పని చేస్తూ ఉపాధి కూలీ మృతి



ఉపాధి పని వద్ద మృతి చెందిన వీర్రాజు

ఉలిమేశ్వరం (పెద్దాపురం): ఉపాధి హామీ పథకంలో పని చేస్తుండగా ఒక కూలీ గుండె పోటుతో అక్కడిక్కడే మృతి చెందిన ఘటన శనివారం పెద్దాపురం మండలం ఉలిమేశ్వరంలో చోటు చేసుకుంది, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాయి ప్రభాకరరావు, గ్రామ సర్పంచ్ దాసు శివబాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంచుమర్తి వీర్రాజు (60) గ్రామంలో చేపట్టిన ఉపాధి పని చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతుడు వీర్రాజుకు భార్య ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

మన్యంలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలి

రాజమహేంద్రవరం సిటీ : మన్యంలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డాక్టర్ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. శనివారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసీల్లో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని, దాన్ని కట్టడి చేసేందుకు మే నెల చివరిలోపు ఉపాధ్యాయ ఉద్యోగ ఖాళీలన్నీ ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలన్నారు. మన్యంలో చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రెండు వేల ఉపాధ్యాయ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టులో 2013 భూసేరణ చట్టం అమలు చేయడం లేదన్నారు. మౌజన్ హత్య కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు.

తూర్పుగోదావరి | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

19న విజయదుర్గా పీఠంలో 'గాడ్' 82వ జన్మదిన వేడుకలు

రాయవరం (మండపేట): రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకటసుబ్రహ్మణ్యం (గాడ్) 82వ జన్మదిన వేడుకలను ఈ నెల 19న పీఠంలో ఘనంగా నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వి.వి.బాపిరాజు, పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ (బాబి)లు శనివారం పీఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. జన్మదిన వేడుకలు ఈ నెల 17న ఉదయం 11.5 గంటలకు జ్యోతి ప్రజ్వలన, గోపూజ, లక్ష్మీగణపతి హోమంతో ప్రారంభమవుతాయన్నారు. గాడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భక్తజన సంక్షోభ నివారణార్ధం పీఠంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జన్మదిన వేడుకల ఆహ్వాన పత్రికలను పీఠాధిపతి గాడ్ సమక్షంలో ఆవిష్కరించారు.



గాడ్ సమక్షంలో జన్మదిన వేడుకల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న పీఠం అడ్మినిస్ట్రేటర్ బాపిరాజు

కర్రి రామారెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం

తాడితోట (రాజమహేంద్రవరం): జీవిత సాఫల్య పురస్కారం (లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు)ను ప్రముఖ మానసిక వైద్యుడు కర్రి రామారెడ్డి అందుకున్నారు. గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా అరిజన్ (జీఏపీఐఓ) విశ్వ వ్యాప్త భారతీయ వైద్యుల సంఘం ఈ అవార్డును అందించింది. దేశ, విదేశాలలో స్థిరపడిన భారతీయ వైద్యులను (ఎన్ఆర్ఐ) ఉద్దేశించి ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి ముంబైలో జరిగిన 8వ వార్షికోత్సవంలో అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు తీసుకున్న సమయంలో కర్రి రామారెడ్డి జీవిత చరిత్ర పై 3 నిమిషాల లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఇంత వరకూ డాక్టర్ బీసీ రాయ్ అవార్డుతో ఆరు జాతీయ స్థాయి అవార్డులను రామారెడ్డి అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ రామారెడ్డి

జగన్‌తో అడుగులు వేస్తూ..



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో కొనసాగుతోంది. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. ఆ జిల్లాలోని కల్లూరు మండలంలో శనివారం జరిగిన పాదయాత్రలో వైఎస్సార్ సీపీ యవజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పాల్గొన్నారు.

నేడు పాఠశాలలు విధిగా పని చేయాల్సిందే...

రాయవరం (మండపేట): జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఉన్నందున ఆదివారం పాఠశాలలు పనిచేయాల్సి ఉంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లోని పాఠశాలలన్నీ విధిగా పనిచేయాల్సిందిగా జిల్లా విద్యాశాకాధికారి ఎస్.అబ్రహాం శనివారం మండల విద్యాశాకాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జన్మభూమిలో భాగంగా పాఠశాలల్లో ఆదివారం సహజ వనరులు–అభివృద్ధి, 5కే రన్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుకు అవసరమైన చర్యలు కూడా తీసుకోవాలని డీఈవో ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆదివారం సెలవు దినాన్ని మరో రోజు కాంపెన్సేటరీ సెలవుగా పరిగణించనున్నట్లు తెలిపారు. అయితే జన్మభూమి లేని గ్రామాల్లో పాఠశాలలు తియ్యాలా? వద్దా? అనే సంశయాన్ని ఉపాధ్యాయులు తొలుత వ్యక్తం చేశారు. పాఠశాలలు విధిగా తీయాల్సిందేనని మధ్యాహ్నం సమయంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో ఉపాధ్యాయుల్లో ఉన్న సందేహాలకు తెర పడినట్లు అయ్యింది.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,200
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు –ఖాళీ లేవు,
రూ.50 గదులు – ఖాళీ లేవు,
రూ.100 గదులు – ఖాళీ లేవు,
రూ.500 గదులు – ఖాళీ లేవు,

సేవలు
సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48–50 ॥	370
22 ॥	600-580	52 ॥	350
25 ॥	520	53–60 ॥	330
26–30 ॥	440	62 ॥	320
32–35 ॥	420	63–70 ॥	300
36–40 ॥	415	72 ॥	290
42–45 ॥	390	73–80 ॥	280
46–47 ॥	380	93–100 ॥	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి ఆదివారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అర గంట సమయం పడుతుంది. ప్రకాష్ సదన్ సత్రంలో 30, ఇతర సత్రాలలో 60 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని శనివారం ఆరు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 570 జరిగాయి. ఏడుగురు భక్తులు శ్రీ సత్యదేవుని నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీసత్యదేవుని నిత్యాన్న దాన పథకానికి రూ.50 వేల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.ఆరు లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.9° / కనిష్టం : 18.2°

నేడు : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 29 డి. కనిష్టం : 18 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 29 డి. కనిష్టం :18 డి.

మంగళవారం : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 29 డి. కనిష్టం : 19 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.


2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002



ప్రజల సమస్యలను పరిష్కరించరా?



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర నాయకుడు మాసా రామజోగ్

రాజమహేంద్రవరం సిటీ: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించుకోరా అంటూ టీడీపీకి చెందిన గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గన్నికృష్ణ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు మాసా రామజోగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నగరంలో 42వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న గన్నికృష్ణ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, మున్సిపల్ కాలనీ ప్రహరీ, రైతు బజారులు టెండర్లు ఖరారైనా పనులు చేపట్టక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నికృష్ణను ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ వేదికపైకి రావాలని కోరినా ఆయన అంగీకరించలేదు. 49వ డివిజన్ సింహాచలనగర్ పట్టాలున్నా కుళాయి, ఇంటిపన్ను కోసం వెళితే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ నాయకుడు మాసా రామజోగ్ జన్మభూమి సభలో ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదలకు స్థలాలు,గృహాలు అందించడంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నార. దళారులు సింహాచల నగర్‌లో పేదలను దోచేస్తున్నారన్నారు. అనంతరం డివిజన్‌లో సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కార్పొరేటర్లు మళ్ల నాగలక్ష్మి, కాశీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మొండిచేయి.. అధికారి ఆసరా...

సాక్షి, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం 44వ డివిజన్‌లో శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. భర్త, ఇద్దరు కుమారులు చనిపోవడంతో ఎలాంటి ఆసరా లేని స్థానికురాలు సామాజి కాంతం తనకు పింఛన్ ఇస్తారన్న ఆశతో అక్కడికి వచ్చింది. సభ ముగించుకుని వెళుతున్న ఆదిరెడ్డి అప్పారావును తనకు పింఛన్ ఎప్పుడు ఇస్తారని అడిగింది. 'తొందర పడితే రావు. ప్ర భుత్వం ఇస్తుంది. ఇవ్వమంటే నా జేబులో నుంచి వెయ్యి రూపాయలు ఇస్తాను' అని ఎమ్మెల్సీ వృద్ధురాలకు చెప్పి ఇవ్వకుండానే వెళ్లిపోయారు. పక్కనే ఉన్న నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్ తన జేబులో నుంచి రూ.500 తీసి వృద్ధురాలకు ఇచ్చారు. 'ఏడవద్దు, త్వరలోనే పింఛన్ వస్తుంది' అని ఓదార్చారు.

తలాఖ్ బిల్లును అడ్డుకోవడం సరికాదు

దేవీచౌక్: రాజ్యసభలో ప్రవేశపెట్టిన ట్రిపుల్ తలాఖ్‌ను బిల్లును అడ్డుకోవద్దని భారతీయ జనతాపార్టీ అర్బన్ జిల్లా మహిళామోర్చా నగర అధ్యక్షురాలు తంగెళ్ల పద్మావతి కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన మహిళామోర్చా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ముస్లిం మహిళలను అణచివేతనుంచి కాపాడటమే బిల్ ఉద్దేశమన్నారు. కాంగ్రెస్, ఇతర రాజకీయపార్టీలు బిల్లుపై చర్చను సైతం అడ్డుకోవడం సరికాదన్నారు.

వేలిముద్రలు పడక పడిగాపులు

- మూలగొయ్యి ప్రాంత మహిళల ఆవేదన
- రౌతు ఆధ్వర్యంలో రచ్చబండ



రచ్చబండ కార్యక్రమంలో సమస్యలు వెల్లడిస్తున్న మహిళ

దానవాయిపేట: రేషన్ షాపులో ఈ పోస్ యంత్రాలు పనిచేయకపోవడంతో వేలిముద్రలు పడక అవస్థలు పడుతున్నామని మూలగొయ్యి ప్రాంతానికి చెందిన మహిళలు వాపోయారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో శనివారం 40వ డివిజన్‌లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ ఊసేలేదని, రేషన్ షాపుల్లో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి, కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, నగర అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వివిధ విభాగాల కన్వీనర్లు మజ్జి అప్పారావు, సాలా సావిత్రి, ఉప్పాడ కోటారెడ్డి, స్థానికులు దుంగా కుమార్, సామ్యూల్, అప్పాజీ, డాక్టర్ రాజశేఖర్, ఆరీఫ్, అందనపల్లి సత్యనారాయణ, గుదే రఘు నరేష్, నీలం గణపతి, కుక్కా తాతబ్బాయి, మోతా సుభాష్, సప్పా ఆదినారాయణ, సుందర్ సింగ్, దేవి పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం కవలగొయ్యి రోడ్డులోని ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు శనివారం అంబరాన్నంటాయి. భోగిమంట, హరిదాసు, కోలాటనృత్యం, గంగిరెద్దులు ఆకట్టుకున్నాయి. పదో తరగతి విద్యార్థులు చేసిన జానపద నృత్యం అలరించింది. బాలికలు రంగవల్లులు, బాలురు గాలిపటాలతో మురిపించారు. పాఠశాల ఆవరణ పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించింది. వేడుకలలో పాఠశాల డైరెక్టర్ యేలేటి రవిబాబు, చైర్ పర్సన్ విజయకుమారి, ప్రిన్సిపాల్ ఆర్.రవీంద్రనాథ్, ఐఎస్‌సీ ఇన్‌చార్జి హర్షిణి తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

రాజమహేంద్రవరం క్రైం: అన్నపూర్ణమ్మ గేటు వద్ద హోటల్ నిర్వహిస్తున్న వెంగళ సునీత(34) శనివారం సాయంత్రం గ్రైండర్‌లో పప్పువేసి ఆడేందుకు స్విచ్ వేసింది. కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త చనిపోవడంతో కుమార్తెతో కలసి అన్నపూర్ణమ్మ గేటు వద్ద హోటల్ నడుపుకొని జీవిస్తోంది. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. వన్‌టౌన్ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేశారు

యువకుడిపై రాడ్‌లతో దాడి

ఆదెమ్మదిబ్బ ప్రాంతానికి చెందిన గుత్తుల దుర్గా ప్రసాద్ శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో కంబాల చెరువు నుంచి ఇంటికి వెళుతుండగా భీమేష్, నల్ల పవన్, వీరబాబు, మరో ఇద్దరు వ్యక్తులు రాడ్‌లతో దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన ప్రసాద్‌ను ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలయాలలో చోరీలు

ఏవీ అప్పారావు రోడ్డు సోమాలమ్మగుడిలోని డిబ్బీలో ఉన్న రూ.10వేలు, అమ్మవారి విగ్రహానికి ఉన్న ముక్కుపుడకను దొంగలు చోరీ చేశారు. అలాగే విద్యుత్‌కాలనీ ఆంజనేయ స్వామి గుడిలోని డిబ్బీలో కొంత నగదు చోరీ చేశారు. ఆలయ అర్చకుల ఫిర్యాదు మేరకు ప్రకాష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యాపార వేత్త అదృశ్యం

చెన్నైకు చెందిన ఎన్‌వీ గణేష్ గుడ్‌విల్ ట్రైడర్స్ సంస్థను నిర్వహిస్తున్నారు. ఆయనకు రాజమహేంద్రవరంలో బ్రాంచ్ ఉండడంతో నగరానికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ నెల 2 తేదీన చెన్నై నుంచి రాజమహేంద్రవరం వచ్చి పని చూసుకొని తిరిగి 3వ తేదీన కోరమండలం ఎక్స్‌ప్రెస్‌లో చెన్నై తిరిగి వెళ్లారు. సంస్థకు చెందిన ఒక ఉద్యోగి ఎక్స్‌ప్రెస్ ఎక్కించారు. అయితే వ్యాపార వేత్త తిరిగి చెన్నై రాకపోవడంతో భార్య ఆరా తీశారు. దీనిపై రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య

వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పీఅండ్‌టీ కాలనీ, ఇందిరా సత్యనగర్‌కు చెందిన పల్లెపు పార్వతి (20) ఇద్దరి వేధింపులు తాళలేక శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడంతో శనివారం వెలుగు చూసిం ది. శివ పార్వతి కుటుంబం గతంలో రాజీవ్ నగర్‌లో ఉండేవారు. అప్పట్లో వేముల రామకృష్ణతో పరిచయం ప్రేమగా మరి, పెద్దలు విభేదించడంతో పార్వతికి వేరొకరితో వివాహం చేశారు. మనస్తాపంతో రామకృష్ణ ఆత్మహత్య చేసుకోగా, అతని కుటుంబం పార్వతి వల్లే రామకృష్ణ మృతి చెందాడని తరచూ గోడవపడడంతో మనస్తాపానికి గురై పార్వతి శుక్రవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు కిందకు దించేశారు. స్థానికుల సమాచారంతో వచ్చిన పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మున్సిపల్ ఇంజినీర్ రమణారావు మృతి

రాజమహేంద్రవరం సిటీ: నగర పాలక సంస్థ ఎలక్ట్రికల్ విభాగంలో డిప్యూటీ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న వీవీ రమణారావు గుండెపోటుతో శుక్రవారం అర్థరాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

శ్రీవారికి పంచామృతాభిషేకం



బిందెలతో గోదావరి జలాలను తీసుకువస్తున్న భక్తులు

రాజమహేంద్రవరం కల్చరల్: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఉన్న అలిమేలు మంగ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామికి శనివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మహిళలు పుష్కరాలరేవు నుంచి 108 బిందెలతో గోదావరీ జలాలను తీసుకువచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్‌వీ చందన, డాక్టర్ అనుసూరి పద్మలత, అర్చకస్వాములు, భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ జరిగింది.

'సభలతో భాషాభివృద్ధి జరిగేనా?'

రాజమహేంద్రవరం కల్చరల్: కళాగౌతమి అనుబంధ సంస్థ రచయితల సమితి సమావేశం ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు దానవాయిపేట గాంధీపార్కులోని పాఠశాలలో జరుగుతుందని సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఎస్ మూర్తి తెలిపారు. సంక్రాంతిపై కవితలతో పాటు పైఅంశంపై స్వీయ రచనలు వినిపించాలన్నారు. వివరాలకు 98662 90025ను సంప్రదించాలన్నారు.

యువమహోత్సవంలో 'ఎస్‌కేవిటీ'కి బహుమతులు

రాజమహేంద్రవరం సిటీ: డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ కాలేజ్‌లో నిర్వహించిన యువ మహోత్సవంలో తమ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారని ఎస్‌కేవీటీ ప్రిన్సిపాల్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు తెలిపారు. జానపద గేయం పోటీల్లో బి.వెంకటేష్ ప్రథమ, మోడ్రన్ డ్యాన్స్ పోటీల్లో బి.సురేష్‌బాబు బృందం ప్రథమ బహుమతులు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

కోటగుమ్మం: రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు శనివారం సారంగధర మెట్ట మీద ఉన్న 64, ఆనందనగర్‌లోని 93వ రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఆయా దుకా ణాల్లో ఉన్న సంక్రాంతి కిట్లను పరిశీలించారు. పలువురికి చంద్రన్న కిట్లు పంపిణీ చేశారు.

పోటా...పోటీ... అంతా ఫుల్


ఆదిత్యలో డీఎస్సీ కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు

డీఎస్సీ పరీక్షకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు : 13,000

బ్యాంకింగ్ పరీక్షకు : 3,000

గ్రూప్స్‌కు : 3,000 పోలీసు ప్రవేశ పరీక్షకు : 3,000

ఎలాగైనా డీఎస్సీ కొట్టాలి
వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకూడదు...
పోలీసు ఉద్యోగం సాధించాలి.
పోస్టులు ఎప్పుడు భర్తీ చేసినా దానికి తగ్గట్టుగా సిద్ధం కావాలి
గ్రూప్స్‌లో మంచి ర్యాంకు సాధించాలి ఉన్నత ఉద్యోగాన్ని దక్కించుకోవాలి....
బ్యాంకు ఉద్యోగాన్ని ఈసారి వదలకూడదు.. దానికోసం ఎంత సమయమైనా సాధన చేయాలి.

ఇలా ఒక్కొక్కరు ఒక్కో లక్ష్యంతో విద్యార్థులు, నిరుద్యోగులు సన్నద్ధమవుతున్నారు. కష్ట, నష్టాలను పక్కన పెట్టి లక్ష్య సాధనకు కోసం అహోరాత్రులు కష్టపడుతున్నారు. ప్రత్యేక శిక్షణ కోసం ఉన్న ఊరిని వదిలేసి, దూరాభారంతో కాకినాడకు తరలివస్తున్నారు. వసతి, భోజనం సౌకర్యంతోపాటు శిక్షణ కోసం వేలాది రూపాయలు ఖర్చు పెడుతూ పోటాపోటీకి 'సై' అంటున్నారు.

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చింది. మళ్లీ ఎప్పటికొస్తుందో తెలియదు... ఇదే మంచి తరుణం ... ఏదో ఓ బ్యాంకు ఉద్యోగాన్ని సాధించాలన్న తపనతో చదువే జీవితంగా ముందుకెళ్తున్నారు. అప్పో సప్పో చేసైనా శిక్షణ తీసుకోవాలి...ఉద్యోగం వస్తే చేసిన అప్పులన్నీ తీరిపోతాయనే ఆశతో శిక్షణా సంస్థల్లో చేరుతున్నారు. ఇప్పుడా శిక్షణలకు కాకినాడ వేదికైంది.

పోటీ పరీక్షల ప్రిపరేషన్ హబ్‌గా కాకినాడ...

డీఎస్సీ ప్రవేశ పరీక్ష శిక్షణలో అవనిగడ్డకు మంచి పేరు ఉంది. డీఎస్సీ జరిగిన ప్రతిసారీ 12 వేల నుంచి 15 వేల మంది వరకు ఇక్కడ శిక్షణ పొందుతారు. అంతటి చరిత్ర ఉన్న అవనిగడ్డకు తీసిపోనివిధంగా కాకినాడ ప్రత్యేక గుర్తింపు పొందుతూ గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలను సాధిస్తూ వస్తోంది. కాంపిటేటివ్ ప్రిపరేషన్ హబ్‌గా కాకినాడ గుర్తింపుపొందడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడికి తరలివస్తున్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ శిక్షణా సంస్థలు కూడా అభ్యర్థులకు అందుబాటులో ఉంటున్నాయి. మార్చి 23న జరగనున్న డీఎస్సీ ప్రవేశ పరీక్ష, ఫిబ్రవరిలో జరిగే టెట్ కోసం సుమారు 13 వేల మంది అభ్యర్థులు ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నారు. 3 వేల మంది బ్యాంకు పరీక్షకు, 3 వేల మంది ఎస్.ఐ. ఉద్యోగాల కోసం, మరో 3వేల మంది గ్రూప్స్‌కు శిక్షణ తీసుకుంటున్నారు. దీంతో కాకినాడలో ఉన్న సుమారు 30 శిక్షణా సంస్థలు అభ్యర్థులతో కిక్కిరిసిపోయాయి. ఆదిత్య పోటీ పరీక్షల శిక్షణా సంస్థ, శ్యామ్ ఇనిస్టిట్యూట్, సత్యం స్టడీ సర్కిల్, ఆర్‌కే స్టడీ సర్కిల్, బ్రహ్మాస్, ప్రసన్న, గణపతి తదితర శిక్షణా సంస్థలు ప్రస్తుతం బిజీ బిజీగా ఉన్నాయి. పోటీ పరీక్షల తాకిడి నేపథ్యంలో అనేక శిక్షణా సంస్థలు అప్పటికప్పుడు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ తాత్కాలిక షెడ్లు వేసి శిక్షణ ఇస్తున్నాయి. ఇదే సమయంలో ఫ్యాకల్టీకి డిమాండ్ పెరిగింది. గంట క్లాసుకు వేలాది రూపాయలు ఇస్తున్న పరిస్థితి నెలకొంది. హైదరాబాద్, వరంగల్, అవనిగడ్డ తదితర ప్రాంతాల నుంచి ఫ్యాకల్టీని తీసుకొచ్చిన పరిస్థితి ఉంది.

వసతి గృహాలే కాదు అద్దె ఇళ్లకూ గిరాకీ...

వేలాది మంది అభ్యర్థులు పోటీ పరీక్షల శిక్షణ కోసం కాకినాడ తరలిరావడంతో వసతికి కూడా డిమాండ్ పెరిగింది. కాకినాడలో ఉన్న మెన్, ఉమెన్స్ హాస్టళ్లన్నీ నిండిపోయాయి. అభ్యర్థులు తాకిడి దృష్ట్యా హాస్టళ్ల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఫీజు పెంచేశారు. ఫీజు ఎంత పెట్టినా అభ్యర్థులు చేరుతుండటంతో హాస్టళ్ల పంట పండినట్టయింది

పోటీ ప్రపంచంలో కోచింగ్ తప్పని సరి



ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కోచింగ్ తప్పనిసరి. తప్పనిసరిగా సంవత్సరం కోచింగ్ తీసుకుంటే పోలీసు ఉద్యోగం సాధించవచ్చు. మా ఇనిస్టిట్యూట్‌లో ప్రతి సంవ్సరం రెండు వేలకుపైగా వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ శిక్షణ తీసుకొంటున్నారు.

- జి. శ్యామ్, శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత

ఆన్‌లైన్ పరీక్షకు శిక్షణ



నగరంలో ఉన్న చాలా వరకూ స్టడీ సెంటర్లలో కేవలం టీచింగ్ వరకూ తప్ప ఆన్‌లైన్ పరీక్షకు సన్నద్ధమయ్యే విధంగా శిక్షణ లేదు. ఆదిత్య శిక్షణ సంస్థల్లో ప్రతిరోజు తరగతులుతోపాటు ఏరోజుకారోజు పరీక్షలు నిర్వహించి విద్యార్థి సామర్థ్యం తెలుసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. ఈసారి డీఎస్సీ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామంటున్న నేపథ్యంలో ప్రతి అభ్యర్థికి ఆన్‌లైన్‌లో సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇస్తున్నాం. ఒక్క ఆదిత్యలోనే 3 వేల మంది ఆన్‌లైన్ పరీక్షకు శిక్షణ ఇచ్చే సామర్థ్యం ఉంది.

- నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్

రెండో ప్రయత్నంలో సాధిస్తా...



డీఎస్సీ పరీక్షకు రెండో సారీ సన్నద్ధమవుతున్నాను. ఈ డీఎస్సీ పరీక్షలో విజయం సాధించేలా శ్రమిస్తున్నాను. కాకినాడలో ఆదిత్య కోచింగ్ సెంటర్‌లో ప్రత్యేకంగా డీఎస్సీ పోటీ పరీక్షలకు ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్ స్టడీ మెటీరియల్‌తోపాటు ఉపాధ్యాయుల బోధన పద్ధతి చాలా బాగుంది.

- పి.వనజాక్షి. శ్రీకాకుళం జిల్లా, తెలుగు పండిట్

ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో...



సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో 2017 ఏప్రిల్ నుంచి శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ తీసుకొంటున్నాను. 2016లో ఎటువంటి శిక్షణ లేకుండా పోలీస్ ఉద్యోగం కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. దీంతో ఈ సంవత్సరం పోలీస్ రిక్రూట్‌మెంట్ ఎస్‌ఐగా ఎన్నిక కావాలనే లక్ష్యంతో కష్టపడుతున్నా.

- బి. త్రివేణి, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం

ఎస్సై కావాలన్నదే కోరిక..



ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతో నాకు ఎంతో ఇష్టమైన సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం కోసం కాకినాడలో శిక్షణ తీసుకొంటున్నాను. మొదటి రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో కష్టపడుతున్నాను.

- అప్పలరాజు, విజయనగరం జిల్లా

సమయం తక్కువగా ఉంది..



ఈసారి పరీక్షకు ముఖ్యంగా సమయం తక్కువగా ఉంది. ప్రణాళికపరంగా తరగతుల సిలబస్‌తోపాటు సొంతతంగా శిక్షణ పొందుతున్నాను. ముఖ్యంగా టెట్ పరీక్షలో కూడా అందరికీ సమాన ఉత్తీర్ణత మార్కులు కాకుండా అందులో రిజర్వేషన్ కల్పించడం చాలా బాధాకరం.

- ఏ.అనూష, వైజాగ్

రోజుకు పదిగంటలు శ్రమిస్తున్నా..



ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో రోజుకు పది గంటలు శ్రమిస్తున్నాను.

- పి.పద్మ, విజయనగరం

పోటీ పరీక్షలకు కాకినాడ కేంద్రం



పోలీస్ ,బ్యాంకింగ్‌తోపాటు ప్రధానమైన ఉపాధ్యాయ ఉద్యోగాల పోటీ పరీక్షలకు కాకినాడ కేంద్రంగా ఎక్కువ శిక్షణ కేంద్రాలు ఉండటంతో ఎక్కువగా ఇక్కడికే వస్తున్నారు.

- ఎ.కాశీబాబు, శ్రీకాకుళం

ప్రాంతాలు వేరైనా అంతరంగాలు ఒక్కటే



సంజయ్‌కుమార్ జోషి కథక్ నృత్యం

రాజమహేంద్రవరం కల్చరల్: గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ, యు.ఎస్.ఎ, అసోసియేషన్ ఆఫ్ అలయెన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్–106 సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి శ్రీవేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జరిగిన తాన్‌సేన్, త్యాగరాజ సంగీత నృత్యోత్సవం–2018 ప్రేక్షకులకు కనువిందు చేసింది. ప్రవాస భారతీయులు, రాష్ట్రేతరులు విభిన్న నృత్య సంప్రదాయాలను ప్రదర్శించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన 'తిరుప్పావై కోకిల' మంజులశ్రీ మాట్లాడుతూ కొందరు' వైద్యులు, న్యాయవాదులు రోగులు, కక్షిదారులు అధికంగా కావాలని కోరుకుంటారని, కళాకారుడు మాత్రం ప్రజలు తన కళద్వారా బ్రహ్మానందాన్ని పొందాలని మాత్రమే కోరుకుంటారని అన్నారు. నగర మేయర్ రజనీ శేషసాయి మాట్లాడుతూ పాఠశాలల్లో సంగీత నాట్యాలకు ఒక పీరియడ్ కేటాయించడానికి కృషి చేస్తామని అన్నారు. ఎం.పి.మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ఎందరో కవులు, కళాకారులకు పుట్టినిల్లయిన నగరానికి రాజమహేంద్రవరం అన్న పేరును ఖరారు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. అనంతరం ప్రముఖ మృదంగ విద్వాంసుడు వరదా కమలాకరరావుకు 'మృదంగ ప్రభాచార్య' బిరుదను ఎం.పి మాగంటి మురళీమోహన్, ఇతర ప్రముఖుల చేతులమీదుగా అందచేశారు. మహారాష్ట్రకు చెందిన సంజయ్‌కుమార్ జోషి కథక్ నృత్యంతో పాటు, త్యాగరాజ కీర్తనలకు అభినయనాన్ని ప్రదర్శించారు. ప్రవాస భారతీయుడు ఇంద్రదీప్ ఘోష్, కళాకారులు పత్రి సతీష్ కుమార్,గౌరీశంకర్ కర్మాకర్ ఎం.ఎస్.రామచంద్రమూర్తి తమ సంప్రదాయ కళలను ప్రదర్శించారు. జీసీఏ వ్యవస్థాపకురాలు సీత మాడభూషి కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు. సినీ దర్శకుడు జగదీష్ దానేటి, దివంగత మంగళంపల్లి బాలమురళీకృష్ణ శిష్యుడు డి.వి.మోహన కృష్ణ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అలయెన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టి.ఎస్.ఎన్.రెడ్డి, సభ్యులు కొయ్యన కుమారి, కందుల బుచ్చిరామ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



వరదా కమలాకరరావుకు
మృదంగ ప్రభాచార్య' బిరుద ప్రదానం

జన్మభూమి సభలో అపశృతి

- పింఛన్‌కు వచ్చి కుప్పకూలిన వృద్ధుడు
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి



పెద్దాపురం:

వృద్ధాప్య పింఛన్ కోసం జన్మభూమి సదస్సుకు వచ్చిన వృద్ధుడు స్పృహ తప్పి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన సంఘటన శనివారం తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని 23, 24 వార్డులకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత పేరింశెట్టి మృత్యుంజయరావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సదస్సుకు 23వ వార్డు వీర్రాజుపేటకు చెందిన నాసిక వీరభద్రరావు (72) తనకు పింఛన్ కావాలంటూ అర్జీ పెట్టేందుకు వచ్చాడు. అయితే సదస్సు జరుగుతుండగానే అకస్మాత్తుగా కుప్పకూలడంతో మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ప్రతిపక్ష నేత మృత్యుంజయరావులు కమిషనర్ బీఆర్ శేషాద్రి కారులో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆక్సిజన్ అందక పోవడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా వృద్ధుడు మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు వీర్రాజుకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని, జన్మభూమి సదస్సులో వైద్య ఆరోగ్య శాఖాధికారులు లేకపోవడం దారుణమని కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆరోపించారు. అక్కడ నుంచి పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తే అక్కడ 108 సిబ్బంది నిర్లక్ష్యం కూడా వృద్ధుడి మృతికి కారణమని మృత్యుంజయరావు అన్నారు. జన్మభూమి సదస్సుకు హాజరు కావాల్సిన వైద్య, అగ్నిమాపక, పోలీస్, విద్య, రెవెన్యూ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కావడం లేదు. కింది స్థాయి సిబ్బందిని పంపించి 'మమ' అనిపిస్తున్నారు. జన్మభూమి సదస్సులో ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు అత్యవసరంగా వైద్యం అందించే నాథుడే కరువవుతున్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం: పేరింశెట్టి

జన్మభూమి సదస్సుకు హాజరు కావాల్సిన వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం పూర్తిగా వైద్య శాఖల నిర్లక్ష్యమేనని కౌన్సిల్ ప్రతిపక్ష నేత పేరింశెట్టి మృత్యుంజయరావు అన్నారు. సదస్సుకు హాజరు కావాల్సిన వైద్య సిబ్బంది హాజరు కాకపోవడమే కాకుండా కనీసం ఆసుపత్రికి వెళితే 108 సిబ్బంది ఈ వృద్ధుడిని కాకుండా మరో టీబీ రోగిని కాకినాడకు తరలించారన్నారు. ఆసుపత్రి సిబ్బంది జోక్యం చేసుకొని ఆసుపత్రి అంబులెన్స్‌లో కాకినాడ తరలిస్తుండగా కన్నుమూశాడు. ఘటనా స్థలంలో వైద్య సిబ్బంది ఉన్నా...108 సిబ్బంది సకాలంలో స్పందించి ఉన్నా ఈ విషాదం చోటు చేసుకొని ఉండేది కాదని స్థానికులు భావిస్తున్నారు.

అనుమానాల నివృత్తికి సిద్ధం

- అవసరమైతే పోలీసులను సంప్రదించండి
- జాంపేట మసీదు మౌజాన్ ఇంట్లో కర్టెన్ దహనం చేసింది అతని భార్యే
- అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం క్రైం (రాజమహేంద్రవరం):

గత ఏడాది డిసెంబర్ 29 వ తేదీ రాత్రి మసీదులో జరిగిన మౌజాన్ హత్య కేసులో అనుమానాలు ఉంటే నివృత్తి చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి వెల్లడించారు. శనివారం రాజమహేంద్రవరం ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న రాజమహేంద్రవరం నగరంలో మౌజాన్ హత్య కలకలం రేపిందన్నారు. ఈ కేసుపై టెక్నికల్‌గా, సైంటిఫిక్‌గా సమగ్రంగా దర్యాప్తు చేసి అసలు హంతకుడు ఆర్ముగం మణిరత్నంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. జాంపేట మసీదు వెనుక మౌజాన్ ఇంట్లో డోర్ కర్టెన్ దహనం చేసింది మౌజాన్ భార్య అని తెలిపారు. ఆమెకు మతి స్థిమితం లేకపోవడం వల్ల డోరు కర్టెన్ అంటించినట్లు వారే ఒప్పుకున్నారని తెలిపారు. ముస్లింలకు మసీదుల వద్ద భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.పోలీసుల అనుమతులు లేకుండా జాతీయ రహదారిని బ్లాక్ చేసిన ముస్లింలపై సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ఆకతాయిలు ఆరాచకాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్ముగం మణిరత్నం అరెస్టులో సందేహాలు ఉంటే రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా తనకు గాని, అడిషనల్ ఎస్పీ రజనీకాంత్ రెడ్డికి గాని, తూర్పు మండలం డీఎస్పీ యు.నాగరాజుకు గాని, బొమ్మూరు సీఐకు గాని ఫోన్ ద్వారాగాని, మరే ఇతర మార్గాల ద్వారా అయినా సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎస్పీ రాజకుమారి వివరించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి

సందేహాలు ఉంటే ఫోన్ చేయండి:

రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ : 944 079 6502.
రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పీ : 944 0760 800.
రాజమహేంద్రవరం తూర్పు మండలం డీఎస్పీ: 944 079 6506.
రాజమహేంద్రవరం బొమ్మూరు సీఐ : 944 079 6533.

మత్స్యకారులంటే చులకనా?

కాకినాడ : మత్స్యకార వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ వర్గానికి చెందిన నేతలు డిమాండ్ చేశారు. స్థానిక జగన్నాథపురంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జాతీయ మత్స్యకారుల సమాఖ్య సభ్యుడు కర్రి నారాయణరావు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ స్థాపించిన టీడీపీకి నాటి నుంచి మత్స్యకారులు అండగా నిలిచారన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి మత్స గంగాధర్ మాట్లాడుతూ 35లక్షల మంది మత్స్యకారుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో మత్స్యకారులు తమసత్తా ఏమిటో చూపిస్తారన్నారు. మత్స్యకార నాయకులు మల్లాడి రాజు, కాకినాడ నగర వాడబలిజ సంఘ అధ్యక్షుడు బడే గోవిందరావు, మత్స్యకార సహకార సంఘ అధ్యక్షుడు వరిపల్లి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లపై జన్మభూమిలో రగడ

నిరసన తెలిపిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం (కొత్తపేట): జన్మభూమి గ్రామసభల్లో దొడ్డిదారిన అనర్హులను పింఛన్లకు ఎంపిక చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జేఏ ఝాన్సీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప్పే కొండయ్య అధ్యక్షత శనివారం నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులను కాదని దొడ్డిదారిలో జన్మభూమి కమిటీ సభ్యుల పేరుతో పచ్చ కార్యకర్తలను ఎంపిక చేసుకుని ఏక పక్షంగా పింఛన్లు అందిస్తున్నారని దుయ్యబట్టారు. వద్దిపర్రులో 32 మంది దరఖాస్తు చేసుకుంటే 17 మందికి మాత్రమే పింఛన్లు మంజూరు కావడంపై మిగిలిన వారు అందోళన చెందారు. 17 మంది ఎంపిక జాబితాను బహిర్గతం చేయాలని పట్టుబట్టారు. వేదికపై ఉన్న చిర్ల జగ్గిరెడ్డి పింఛన్‌దార్లు వద్దకు వచ్చి వారి తరుపున ఆందోళన చేపట్టారు. సుమారు గంట సేపు సభ సజావుగా జరగక పోవడంతో అధికారులు సమాధానం చెప్పలేక పోయారు. అయితే జన్మభూమి కమిటీ సభ్యులు ఎవరూ ఈ సభకు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటలు కావడంతో పులిదిండిలో జన్మభూమి సభకు నోడలో బృందం వెళ్లాల్సి ఉంది. అయితే ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించి కమిటీ ఆధ్వర్యంలో పింఛన్లు ఎంపిక చేస్తామని జన్మభూమిలో తీర్మానం చేయడంతో సుఖాంతమైంది.

సర్కారు వల్లే దుర్గగుడి అపవిత్రం



లక్ష్మీపోలవరం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం (కొత్తపేట): విజయవాడ కనకదుర్గ ఆలయం అపవిత్రం అయితే చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు సర్కారు పూర్తిగా విఫలమైందని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని లక్ష్మీపోలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కడలి లచ్చన్న అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుడిలోని సీసీ పుటేజీలు ఆధారం విచారణ చేస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయన్నారు. భక్తులకు మనోభావాలు దెబ్బతినకుండా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన

సంకల్పానికి సలాం



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..



మళ్లీ రా అన్నా..



...ు చూస్తూ..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

అధైర్యమొద్దు



